# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 204 శుక్రవారం 03 - 04 - 2026 పేజిలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్టంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు


కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
**98497 07349**



**ముఖ్య ప్రకటనలు**

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.
ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్
Ph.No: 98497 07349

## పార్లమెంటులో అమరావతి బిల్లు ఆమోదం

# చారిత్రాత్మకం...

**అమరావతి, ఏప్రిల్ 02 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పార్లమెంట్ ఉభయ సభల్లో రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడంపై తన ఎక్స్ ఖాతా వేదికగా గురువారం సీఎం చంద్రబాబు స్పందించారు. పార్లమెంట్‌లో ఏపీ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2026 ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకం అని ఆయన అభివర్ణించారు. ఈ బిల్లు ద్వారా ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని.. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికి గర్వకారణమని ఏపీ సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అమరావతి ప్రస్థానంలో ప్రతీ అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారన్నారు. 2015లో రాజధానికి శంకుస్థాపన.. 2025లో పునర్నిర్మాణం... ప్రధాని మోదీ చేతుల మీదుగానే జరిగిందని ఈ సందర్భంగా ఏపీ సీఎం గుర్తు చేసుకున్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వంతోపాటు హోం శాఖ మంత్రి అమిత్ షా పూర్తిగా సహకరించారని వివరించారు. పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విజయం అమరావతి రైతులకు అంకితం ఇస్తున్నట్లు టీడీపీ జాతీయ అధ్యక్షుడు ప్రకటించారు. రాజధాని కోసం వారు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివి అంటూ రైతులపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. అమరావతి ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని స్పష్టం చేశారు. రాజధానిపై ఇక ఎలాంటి అనుమానాలకు, చర్చలకు తావు లేదన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఎదుర్కొన్న చీకటి రోజులకు ఇది ముగింపు అని సీఎం చంద్రబాబు వివరించారు.



రాజధాని బిల్లుకు మద్దతు తెలిపిన అందరికీ

## ధన్యవాదాలు

**ఢిల్లీ: ఏప్రిల్ 02 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అంటూ రాజ్యసభలో ప్రవేశపెట్టి బిల్లుకు సభ ఆమోదం తెలపడంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఢిల్లీ వేదికగా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రాజధాని లేని రాష్టంగా ఏపీ మిగిలిందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాజధానిగా అమరావతిని సీఎం చంద్రబాబు నాయుడు ఎంపిక చేశారని గుర్తు చేశారు. 2014లో అమరావతికి అందరూ మద్దతు తెలిపారని.. ఆనాడు జగన్ కూడా అమరావతికి మద్దతు పలికారని లోకేశ్ పేర్కొన్నారు.
ఏపీ కోసం వేలాది మంది రైతులు తమ భూములు ఇచ్చారని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. రాజధాని

2 లో


ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో

## ఒక సువర్ణ అధ్యాయం

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**మంగళగిరి, ఏప్రిల్ 02 (క్రైమ్ కౌంటర్ న్యూస్)::** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నెళ్లుగా రాజధాని ఉనికిపై సాగిన కుట్రలు, అపోహలు, న్యాయపరమైన చిక్కులన్నింటినీ అధిగమించి.. నేడు పార్లమెంట్ సాక్షిగా అమరావతి అజేయమైన శక్తిగా అవతరించిందని చెప్పారు. లోక్‌సభ అనంతరం రాజ్యసభలోనూ బిల్లు నెగ్గడంతో రాజధానిగా అమరావతికి ఇక

2 లో






## దేశంలో డిజిటల్ జనగణన ప్రారంభం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 02 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశంలో మొట్టమొదటి సారిగా పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న జనగణన ప్రక్రియ దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఎనిమిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో బుధవారం ప్రారంభమైంది. ఈ స్వీయ నమోదు కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ పాల్గొని తమ వివరాలను

2 లో

## సమయంలో ఎంపీగా ఉండడం సంతోషంగా ఉంది: కేశినేని చిన్ని



**అమరావతి, ఏప్రిల్ 02 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడంతో ఐదు కోట్ల ఆంధ్రులలో పట్టలేని ఆనందాన్ని నింపుతుందని విజయవాడ ఎంపీ

2 లో


## రైతుల త్యాగానికి దక్కిన విజయం:

మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, ఏప్రిల్ 02 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు ఉభయసభల్లో ఆమోదం లభించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ రోజును ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక 'చరిత్రాత్మక రోజు' గా ఆయన అభివర్ణించారు. అమరావతి కేవలం ఒక నగరం కాదు.. తెలుగుజాతి గౌరవానికి, రైతుల

2 లో



2 లో

ట్రంప్‌నకు ఇరాన్ సైన్యం

## వార్నింగ్

## రాజధాని బిల్లుకు మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు: మంత్రి లోకేశ్..

మార్చబోమన్న జగన్ మాటలు నమ్మి.. 2019లో వైసీపీని ప్రజలు గెలిపించారన్నారు. అధికారంలోకి వచ్చాక జగన్ మాట మార్చారని, వైసీపీ అధినేత నిర్వాకంతో రైతులు వేదనకు గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సంకెళ్లు వేశారని.. అక్రమ కేసులు పెట్టి వేధించారన్నారు. గర్భిణిని కడుపులో తన్నారని.. మహిళలను వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. 1631 రోజుల పాటు అమరావతి రైతులు ఉద్యమం చేశారని.. రాజధాని ప్రాంతంలో ఐదేళ్లపాటు 144 సెక్షన్ కొనసాగిందన్నారు.
రాజధానిపై వైసీపీ మూడు ముక్కలాట ఆడిందని.. వైసీపీ మూడు రాజధానులను ఏపీ ప్రజలు తిరస్కరించారని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. 2024లో అమరావతే ఏకైక రాజధాని అంటూ ప్రజలు తీర్పునిచ్చారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా లోక్ సభ, రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతకు మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు లోకేశ్. అమరావతికి వైసీపీ మినహా దేశమంతా అండగా నిలిచిందన్నారు. అమరావతిలో రూ.50 వేల కోట్ల పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని తెలిపారు.
రెండేళ్లలో ఫేజ్–1 పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు. కేంద్రం నుంచి ఇప్పటికే రూ.18 వేల కోట్ల సాయం అందిందని హర్షం వ్యక్తం చేశారు. ఎస్ఆర్ఎమ్, క్వాంటమ్ కంప్యూటింగ్, డేటా సెంటర్ ప్రాజెక్టులు, విద్య, ఐటీ, పరిశ్రమల కేంద్రంగా అమరావతి నిలుస్తుందని చెప్పారు. మూడు ఆర్థిక ప్రాంతాలుగా, ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి అభివృద్ధి చెందుతుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో ఒక సువర్ణ అధ్యాయం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఎదురులేదని, ఇది ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించ దగ్గ శుభపరిణామమని అన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ అమోదం పొందటంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంలో ఉన్నారు. వారంతా ఎంతో గర్వించే క్షణాలు. ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుంది. లోక్‌సభలో ఈ బిల్లుకు మద్దతు తెలియజేసిన ఇతర పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు. అమరావతికి చట్టబద్ధత లభించడం జీర్ణించుకోలేక విషం చిమ్ముతున్నవారికి రాబోయే రోజుల్లో ప్రజలు గొప్ప గుణపాఠం నేర్పిస్తారు. అమరావతి ఇక అజేయమని, అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. అమరావతి అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందిస్తూ, చట్టబద్ధత బిల్లును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు'. ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పక్షాలు నిర్వహించే సంబరాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలి. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు, పార్టీ కార్యాలయాల వద్ద దీపాలు వెలిగించి అమరావతి విజయోత్సవాన్ని జరుపుకోవాలి' అని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

## దేశంలో డిజిటల్ జనగణన ప్రారంభం

నమోదు చేసుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా రాష్ట్రపతి తమ కుటుంబ వివరాలు నమోదు చేశారు. ప్రధాని నరేంద్రమోదీ కూడా తన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని, దేశ ప్రజలందరూ ఈ ప్రక్రియలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వారితో పాటు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకున్నారు. జనగణన ప్రారంభమైన తొలిరోజే సుమారు 55 వేల కుటుంబాలు స్వీయ నమోదు సదుపాయాన్ని వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈసారి జనగణనను రెండు దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశలో ఇళ్లను, రెండో దశలో జనాభాను లెక్కిస్తారు. ఈసారి కులగణన కూడా చేపడతారు. డిజిటల్ జనగణనలో భాగంగా ప్రజలు స్వయంగా తమ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్, మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. 16 భాషాల్లో ఈ పోర్టల్, యాప్ అందుబాటులో ఉంటుంది. మొదటిదశ జనగణన ప్రక్రియ ఏప్రిల్ 1నుంచి సెప్టెంబరు 30 వరకు జరగనుంది. ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో 30 రోజుల పాటు క్షేత్రస్థాయి సర్వే జరుగుతుంది. ప్రతి రాష్ట్రంలో సర్వేకు ముందు 15 రోజుల పాటు స్వీయ నమోదు ప్రక్రియ ఉంటుంది.

## సమయంలో ఎంపీగా ఉండడం సంతోషంగా ఉంది: కేశినేని చిన్ని

కేశినేని చిన్ని తెలిపారు. పార్లమెంట్‌లో రాజధాని అమరావతి బిల్లు చట్టబద్ధత పొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదానికి కృషి చేసిన ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ఆయన తెలుగు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. గురువారం అమరావతిలో ఎంపీ కేశినేని చిన్న విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతి బిల్లు పార్లమెంటులో ఆమోదానికి వచ్చే సమయంలో ఆ ప్రాంతంలోని విజయవాడ ఎంపీగా తాను ఉండడం సంతోషంగా ఉందన్నారు. ఈ బిల్లు చట్టబద్ధతకు కృషి చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నేత, మంత్రి నారా లోకేశ్‌కు కేశినేని చిన్ని ధన్యవాదాలు తెలిపారు.ఇకపై ఎటువంటి గందరగోళం ఉండదు: రామకృష్ణరాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడం పట్ల ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. గురువారం అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. రాజధానిపై ఉన్న గందరగోళానికి తెర దించుతూ అసెంబ్లీ చేసిన తీర్మానానికి కేంద్రం చట్టబద్ధత కల్పించడం సంతోషంగా ఉందన్నారు. రాజధాని అమరావతిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొందామని అనుకున్నామన్నారు. అలాంటి తరుణంలో మూడు రాజధానులు పేరుతో వైసీపీ గందరగోళానికి తెర తీసిందని రామకృష్ణ గుర్తు చేసుకున్నారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడంతో ఇకపై రాష్ట్రంలో ఎటువంటి గందరగోళం ఉండదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తాము సైతం పూర్తిగా సహకరిస్తామని ఈ సందర్భంగా ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ స్పష్టం చేశారు.

## రైతుల త్యాగానికి దక్కిన విజయం: మంత్రి అచ్చెన్నాయుడు

త్యాగానికి ప్రతీక అని కొనియాడరు.ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'ప్రజా రాజధాని అమరావతి కోసం 29 వేల మంది రైతులు దాదాపు 33 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారు. వారి త్యాగానికి నేడు పార్లమెంట్ సాక్షిగా న్యాయం జరిగింది. రాజధానిని కాపాడుకోవడానికి 1600 రోజులకు పైగా నిరంతరంగా పోరాటం చేసిన రైతులు, మహిళల ఉద్యమానికి నా సెల్యూట్. గత ప్రభుత్వ హయాంలో మహిళలపై దౌర్జన్యాలు, దాడులు జరిగాయి. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసింది. అంతేకాదు.. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సువర్ణ భవిష్యత్తు ఉంటుంది' అని అన్నారు.

## ట్రంప్‌నకు ఇరాన్ సైన్యం వార్నింగ్

**ఇంటర్నెట్ డెస్క్:** పశ్చిమాసియాలో ఘర్షణల ముగింపుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన ప్రకటనకు ఇరాన్ సైన్యం (ఐఆర్‌జీసీ) గురువారం ఘాటుగా బదులిచ్చింది. అమెరికా శాశ్వతంగా తన పరువు కోల్పోయే వరకూ యుద్ధం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేసింది. యూఎస్‌కు పశ్చాత్తాపం కలిగే వరకూ, లొంగిపోయేవరకూ ఘర్షణలు కొనసాగుతాయని తేల్చి చెప్పింది. ఇరాన్ వైమానిక దళం, నౌకాదళం చాలా బలహీనపడ్డాయని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకొచ్చారు. ఇరాన్ నాయకత్వానికి కూడా ఎన్నో ఎదురుదెబ్బలు తగిలాయని అన్నారు. ఈ కామెంట్స్‌పై ఐఆర్‌జీసీ ప్రతినిధి గురువారం స్పందించారు. ఇరాన్ వ్యూహాత్మక సామర్థ్యాలపై యూఎస్‌కు అవగాహన లేదని అన్నారు. డ్రోన్‌లు, మిసైల్స్‌ను ప్రయోగించే సత్తా తగ్గిపోయిందన్న ట్రంప్ కామెంట్స్‌ను తోసిపుచ్చారు.ఈ విషయాలపై యూఎస్ వద్ద పూర్తి సమాచారం లేదని చెప్పారు. ఇరాన్ మిసైల్, డ్రోన్‌ల ఉత్పత్తి సామర్థ్యాన్ని, దీర్ఘశ్రేణి లక్ష్యాలపై దాడులు చేసే సామర్థ్యాన్ని ధ్వంసం చేశామని అమెరికా భావించడం తప్పని అన్నారు. ఇలాంటి అంచనాలతో ఊబిలోకి మరింతగా కూరుకుపోవాల్సి వస్తుందని యూఎస్‌ను హెచ్చరించారు. యుద్ధం మొదలుపెట్టిన యుఎస్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు.

## అమరావతికి రాజ్యసభ ముద్ర-ఐదు కోట్ల ఆంధ్రుల ఆశల విజయం- చంద్రబాబు విజయం చారిత్రాత్మకం.

వైసీపీ కుట్రలు ఇంక సాగవు.-ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె.)**-ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లుకు నేడు రాజ్యసభలో తుది ఆమోదం లభించడం పట్ల నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు హర్షం వ్యక్తం చేశారు.ఇది ఐదు కోట్ల ఆంధ్రుల ఆశల విజయమని,ధర్మం గెలిచిందని ఆయన పేర్కొన్నారు.రైతుల త్యాగానికి దక్కిన గౌరవంగా అభివర్ణించారు.
గత కొన్నేళ్లుగా అమరావతి రాజధాని కోసం రైతులు, మహిళలు నిరంతరాయంగా చేసిన పోరాటం వృథా కాలేదని అరవింద బాబు అన్నారు. భూములిచ్చిన రైతుల త్యాగానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సముచిత గౌరవం కల్పించాయని నేడు రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందడం ద్వారా రాజధానిపై ఉన్న అడ్డంకులన్నీ పూర్తిగా తొలగిపోయాయని స్పష్టం చేశారు. అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా రూపుదిద్దుకోవడం ఖాయమని,దీనివల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగి నిరుద్యోగ యువతకు పెద్దపీట వేస్తూ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ధీమా వ్యక్తం చేశారు.రాజధానికి అత్యంత చేరువలో ఉన్న నరసరావుపేట నియోజకవర్గం కూడా పారిశ్రామికంగా,రియల్ ఎస్టేట్ పరంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వైసీపీ వైఖరిపై ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటులో బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో వైసీపీ ఎంపీలు వాకౌట్ చేయడం ఆంధ్రప్రదేశ్ ప్రజలను వెన్నుపోటు పొడవడమేనని విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 'మూడు రాజధానుల' పేరుతో మూడు ముక్కలాటలాడి, ఆంధ్ర ప్రజలను మభ్యపెట్టి, ప్రజలకు పగటిపూట చుక్కలు చూపించారని అందుకే నేడు ఆ పార్టీ కొట్టుకుపోయే స్థితికి చేరిందని ఎద్దేవా చేశారు. వైసిపి ఎన్ని కుట్రలు చేసినా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ఐక్యంగానే ఉంటుందని స్పష్టం చేశారు.మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అవినీతికి పాల్పడిన వ్యక్తి అని ఆయన చేసే విమర్శలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు.
ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు గానూ ప్రధాని నరేంద్ర మోదీకి,అమిత్ షా కు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి నరసరావుపేట ప్రజల తరపున ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా టీడీపీ శ్రేణులు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి రాము,వాగ్దేవి కళాశాల డైరెక్టర్ రాయల శ్రీనివాసరావు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు,పల్నాడు రోడ్ లోని నందమూరి తారక రామారావు విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి,మిఠాయిలు పంచి టపాసులు కాల్చి దీపాలు వెలిగించి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భారీగా ప్రజలు మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం,, ఇద్దరు వ్యక్తులు మృతి



**చీరాల ఏప్రిల్ 2 (క్రైమ్ కౌంటర్):** చీరాల వాడరేవు,నుండి పిడుగురాళ్ల వరకు ఏర్పాటు చేసిన జాతీయ రహదారి 167ఏ పై గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో లక్ష్మయ్య, దేవయ్య అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళితే, విజయనగరం కాలనీ సమీపంలో రహదారి పక్కన ఉన్న వ్యవసాయ పొలాలను సందర్శించి తిరిగి నడుచుకుంటూ వస్తున్న సమయంలో, వెనుక నుంచి వేగంగా వచ్చిన బజాజ్ ట్రక్ ఆటో వీరిని ఢీకొట్టింది. ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఇద్దరూ ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు.
సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించి, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే విజయనగరం కాలనీవాసులు, మృతుల బంధువులు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధతో వారు కన్నీరు మున్నీరుగా విలపించారు.
ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## సరిపూడి సాంబశివరావు ఆధ్వర్యంలో సంబరాలు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్లో తీసుకున్న నిర్ణయం హర్షనీయమని గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం బిజెపి ఉపాధ్యక్షులు సరిపూడి సాంబశివరావు గురువారం అన్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు ఆధ్వర్యంలో తుళ్లూరు మండలం పెద్ద పరిమి గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు పార్టీ శ్రేణులు చేసుకున్నారు. మోదీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు సాంబశివరావు పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు అనంతరం కూటమి జై, చంద్రబాబు జై జై, పవన్ కళ్యాణ్ జై జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టి మోహన్ రావు, మున్నంగి రాఘవరెడ్డి, నూతలపాటి ప్రసాదు, చింత కింది వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు .

క్రైమ్ కౌంటర్ గుంటూరు

# రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్న ఎమ్మెల్యే ప్రవీణ్






క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందడంతో రైతులతో కలిసి సంబరాలు జరుపున్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .రైతులతో కలిసి స్వీట్లు పంచి ఆనందంగా సంబరాలు జరిపిన ఎమ్మెల్యే.

ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో ప్రధాన మంత్రి మోదీ అమరావతి రాజధాని బిల్లు ఆమోదం పొందడం సంతోషకరమన్న ఎమ్మెల్యే.రైతుల త్యాగం,ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వృథా కాలేదన్న ఎమ్మెల్యే.ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రాజధాని అభివృద్ధికి కృషి చేస్తుందన్న ఎమ్మెల్యే.రాజధాని చట్టం ఆమోదానికి సహకరించిన ఎంపీలకు, ఇతర పార్టీలకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

# సంబరాలు జరుపుకున్న అచ్చంపేట మండలం నాయకులు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పిలుపుమేరకు అచ్చంపేట మండల కేంద్రంలో అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి స్వాతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ కి మహాత్మ జ్యోతిరావు పూలే కి నివాళులర్పించి ముందుగా వారికి జ్యోతి ప్రజ్వలన చేసి క్రాకర్స్ ను పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, ఎమ్మార్వో శ్రీనివాసరావు, పాటిబండ్ల బాపిరాజు, ఎడ్లపల్లి బుచ్చిబాబు, గంధం కోటేశ్వరరావు, ఇంకా వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీవో కోటమ్మ






క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలం హుసేనగరం, గారపాడు గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పనితీరును పరిశీలించారు పెదకూరపాడు మండలం ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ కోటమ్మ. ఈ సందర్భంగా కూలీలతో మమేకమై పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు . ఇచ్చిన కొలతలతో సక్రమంగా పనులు చేయాలని కూలీలకు తెలియజేశారు .

# దళిత క్రైస్తవుల రిజర్వేషన్లపై పునర్వాలోచన చేయాలి- బూదాల బాబురావు




క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి (జియంకె)–రాష్టంలో కుల,మతాల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్న రఘురామకృష్ణంరాజుపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయాలని, అలాగే దళిత క్రైస్తవుల రిజర్వేషన్లపై పునర్ ఆలోచన చేయాలని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిరసన తెలియజేసి మెమోరాండం సమర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఎస్పీ పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు మాట్లాడుతూ మాట్లాడుతూ ఇటీవల భారత్ సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ వర్తించవు అని ఇచ్చిన తీర్పును కేంద్ర ప్రభుత్వం పరిశీలన చేయాలని, ఇక దళితుడు ఏ మతం స్వీకరించిన సమాజంలో తనను చూసే దృష్టి కోణం మారదు కనుక రాజ్యాంగం ప్రకారం మనిషి ఏ మతాన్ని అయినా పాటించవచ్చు కనుక గతంలో 1956లో సిక్కు మతం స్వీకరించిన దళితులకు 1990 బౌద్ధమతం స్వీకరించినటువంటి దళితులకు ఏ విధంగా రిజర్వేషన్స్ సౌకర్యాలు కల్పించారు కదా అదేవిధంగా క్రైస్తవ మతం స్వీకరించిన దళితులకు కూడా ఆ సౌకర్యాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో ప్రభుత్వం తరఫున రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని మరియు పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గ ఆకివీడు గ్రామంలో పెద్ద పేట వివాదాస్పద ప్రాంతంలో గతంలో దళితులు గొంతలమ్మ పండగ చేసుకునేవారు కనుక ఆకువీడు దళితులు మనోభావాలు గౌరవిస్తూ గొంతలమ్మ గుడిని ప్రభుత్వం నిర్మాణం చేయాలని ఆకివీడు దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని రాష్ట్రంలో కుల మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్న రఘు రామకృష్ణ రాజును డిప్యూటీ స్పీకర్ నుండి వెంటనే బర్త్ రఫ్ చేయాలని రఘురామకృష్ణ రాజు మరియు అతని అనుచరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని బహుజన సమాజ్ పార్టీ నుండి మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు.లేకపోతే రానున్న ఎన్నికల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు బూదాల బాబురావు, నరసరావుపేట మండలం రమేష్ ముదిరాజ్,రొంపిచర్ల మండలం నాయకులు నందిగామ చక్రవర్తి,బి వీఎఫ్ నాయకులు బూదాల సామేలు, యువ నాయకులు మట్టుకయ్య మరియదాసు మహిళా నాయకులు జాస్తి మానస సుమతి బహుజన పాస్టర్ లు బిషప్ గడ్డం రాజేష్ యేసురత్నం,ఆనంద్ నాగేశ్వరావు, ఇశ్రాయేలు, ప్రభుదాసు పార్టీ కార్యకర్తలు మరియు దళిత క్రైస్తవ పాస్టర్లు పాల్గొన్నారు.

# శరవేగంగా అమరావతి బెల్లంకొండ డబల్ రోడ్డు నిర్మాణం






క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం: గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో నన్ను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లపై ప్రత్యేక దృష్టి పెడతాను అని చెప్పారు ఎమ్మెల్యే ప్రవీణ్. ఇచ్చిన మాట తప్పకుండా బెల్లంకొండ అమరావతికి డబల్ రోడ్డు వెయి ఇస్తున్నారు అంతేకాకుండా నియోజకవర్గం లో మారుమూల ప్రాంతాలకు రోడ్లు వేయించారు. పనులు శరవేగంగా జరుగుతున్నాయి కోసూరు మండలం బయ్యరం గ్రామం నుండి అమరావతి గ్రామం దాకా డబల్ రోడ్ల పనులు అయిపోయినాయి. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పై హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు.

# ఈ రోడ్డు బాగుపడదా



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : ఆ గ్రామంలో ఒకరు ఎక్స్ ఎమ్మెల్యే, మరొకరు ప్రస్తుత ఎమ్మెల్యే ఆ ఇద్దరూ పేర్లు ఒకరు నంబూరు శంకర్రావు మరొకరు భాష్యం ప్రవీణ్ తాడికొండ మండలంలోని పెద్దపరిమి గ్రామానికి చెందినవారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా తెనాలి శ్రావణ్ కుమార్ వ్యవహరిస్తున్నారు . పెద్దపెద్ద నాయకులు ఉన్న ఆ గ్రామం నుండి ప్రజలు అమరావతికి గుంటూరు కి రాకపోకలు కొనసాగించాలంటే గుంటూరు అమరావతి రోడ్డు మోతడక గ్రామం వద్ద కలవాలి . కానీ దానిని పట్టించుకునే నాయకుడే లేడు ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అధికారులు స్పందించి రోడ్డు మార్గం సుగుమం చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు .

## లో లెవెల్ బ్రిడ్జిలను హై లెవెల్ బ్రిడ్జిలుగా మార్చాలి



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : అచ్చంపేట మండలంలోని ఓర్వకల్లు చెరువు సమీపంలో ఉన్న లో లెవెల్ బ్రిడ్జిను హై లెవెల్ బ్రిడ్జిగా నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు రానున్న వర్షాకాలంలో చెరువు నీళ్లు ప్రవహిస్తే రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ప్రజలు తెలుపుతున్నారు అధికారులు స్పందించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు .

## ఆందుకూరు కోసూరు బ్రిడ్జి ఎప్పుడైనా డేంజరే





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం న్యూస్ :** ఆందుకూరు కోసూరు బ్రిడ్జి ఎప్పుడైనా డేంజరే. ఈ బ్రిడ్జిపై ప్రయాణం భయంతో కూడుకున్నది . వాహనాలు అదుపుతప్పితే అంతే సంగతులు. కనీసం బ్రిడ్జి ఇరువైపులా అధికారులు రక్షణ గోడలు కల్పించాలని కోసూరు మండల మరియు నియోజకవర్గ ప్రజలు సైతం కోరుతున్నారు .

## చంద్రబాబు బహిరంగ సభకు హాజరైన నాయకులు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** అమరావతి రాజధాని కి చట్టబద్రత కల్పించబడిన శుభ సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అమరావతి రాజధాని ప్రారంభోత్సవ ప్రాంతంలో జరుగుతున్న బహిరంగ సభకు నియోజవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం హాజరైన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెదకూరపాడు మండల మాజీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, వడ్లమూడి అప్పారావు, పెదకూరపాడు మండల యువ నాయకులు ఏటుకూరి అరవిందబాబు, అత్తలూరు సొసైటీ చైర్ పర్సన్ నాగోతు నాగార్జున, పెదకూరపాడు మండల ఉపాధ్యక్షులు పెనుముచ్చు రమేష్, నియోజకవర్గ తెలుగు యువత నాయకులు మక్కిన సాగర్, 75 తాళ్లూరు తెదేపా గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జంగాల వరప్రసాద్, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి ఏకైక రాజధాని తీర్మానం -వేటపాలెంలో సంబరాలు



**వేటపాలెం, ఏప్రిల్ 2 (క్రైమ్ కౌంటర్):** ఈ రోజు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ తీర్మానం ఆమోదించబడిన నేపథ్యంలో వేటపాలెం మండలంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు.మండలంలోని రామన్నపేట పంచాయతీ పరిధిలోని రావూరిపేట సచివాలయంలో కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు.
ఈ సందర్భంగా నాయకులు, సిబ్బంది కలిసి అమరావతి రాజధాని నిర్ణయాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణ శ్రీనివాసరావు, పెరుగు భాస్కర్, జనసేన పార్టీ ఉగ్గిరాల మార్కెండేయులు, కుమార్, వోలుకుల కోటయ్య, సజ్జ సుబ్బారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సచివాలయం సిబ్బంది కూడా ఈ వేడుకల్లో భాగస్వామ్యమయ్యారు.





**గుంటూరు** గుంటూరు పట్టణం. గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో. దూళిపాళ్ళ ది ఆంధ్ర బ్యాంకు రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ సొసైటీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు జీడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు గారు ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు మాట్లాడుతూ "గ్రామీణ అభివృద్ధిలో కోపరేటివ్ సొసైటీల పాత్ర ఎంతో కీలకం అన్నారు.సొసైటీ ప్రతినిధులు సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి" అని తెలిపారుబి సొసైటీలో బకాయిలు త్వరగా చెల్లించేలా చూసి అభివృద్ధి పథంలో నడిపించమని సహకారం సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు

# అమరావతి బిల్లు ఆమోదం - ప్రజా విజయం, రాష్ట్ర గౌరవం

*చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్*





**చీరాల, ఏప్రిల్ 2 (క్రైమ్ కౌంటర్):** ఆంధ్రప్రదేశ్‌కు ఏడు దశాబ్దాల తర్వాత స్వంత రాజధాని కల సాకారమైందని, అమరావతికి చట్టబద్ధత కల్పించే పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం లభించడం ప్రజల విజయమని చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ పేర్కొన్నారు.
ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తనయుడు మహేంద్ర నాథ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. చీరాల పార్టీ కార్యాలయం నుంచి గడియార స్తంభం వరకు జరిగిన ఈ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గడియార స్తంభం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా మహేంద్ర నాథ్ మాట్లాడుతూ, "ఇది ఉద్విగ్న క్షణం... కలలు నిజమైన క్షణం... ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన చారిత్రాత్మక ఘట్టం" అని అన్నారు. దేశవ్యాప్తంగా 41 రాజకీయ పార్టీలలో 40 పార్టీలు అమరావతికి మద్దతు తెలపగా, వైసీపీ మాత్రమే వ్యతిరేకించిందని విమర్శించారు. అమరావతి నిర్మాణం వెనుక వేలాది మంది రైతుల త్యాగం ఉందని గుర్తు చేస్తూ, వారికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. లోక్‌సభలో బిల్లు ఆమోదంతో అమరావతి భవిష్యత్తుపై ఉన్న అనిశ్చితి తొలగిపోయిందని పేర్కొన్నారు. చివరగా, అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కృషి చేసిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాజ'ధాని అమరావతి చరిత్ర కెక్కిన శిల్పం-మాగులూరి భానుప్రకాష్

**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** 12 ఏళ్లుగా రాజధాని అమరావతి..అత్యధిక రాష్ట్ర ప్రజలకు, సామాన్యుల దృష్టిలో నిత్యం ఒక వార్త. సంకుచిత రాజకీయ నాయ'కుల'వాదులకు ఇది చెలగాటం కానీ భూమిలిచ్చిన రైతుబిడ్డలకు మాత్రం ప్రాణసంకటం, భరించిన ఐదేళ్ల ప్రత్యక్ష నరకం. అన్నంపెట్టే రైతు బిడ్డలు, చిన్న సన్నకారు కూలీలు..ఆనాడు అమరావతిపై, శాసనసభ సాక్షిగా ముఖ్యమంత్రి, ప్రతిపక్షనాయకుడి ఒప్పుకోలు మేరకు, స్వచ్ఛందంగా తన భూమిలిస్తే ఐదేళ్ల పాటు వారిని మానసికంగా వేధిస్తూ, శారీరకంగా, భౌతికంగా హింసిస్తూ, కోట్లాది ప్రజల దృష్టిలో అవహేళన చేస్తూ సాగిన రాజకీయ కుటిల దుర్మార్గ దమనకాండకు చరమగీతం పాడుతూ.. నేడు కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకూ పలు రాష్ట్రాల రాజకీయ పార్టీల సమర్దనతో ప్రజాస్వామ్య భారతదేశ పార్లమెంట్ సాక్షిగా కల్పించిన చట్టబద్ధతకు ఆమోదం.. చారిత్రకం, ముందు తరాలకు ఒక ఇదొక పాఠం. నేటి కాల మాన పరిస్థితుల్లో ఏం జరిగినా, ఏం చేసైనా అధికారం, అందలం పరమావధిగా..సామాన్యుణ్ణి, సమాజహితాన్ని




పాతరేస్తున్న దుర్మార్గ నాయకులకు, సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దుష్ట కుటిల నీతికి ఇదొక లక్ష్మణ రేఖ. కోట్లాది ప్రజల వృత్తి ఉపాధి, రాష్ట్ర ప్రగతి, యువత భవిషత్తు కై పునాదిగా ఎల్లలు దాటి వెలగాలి మన అమరావతి – అజేయంగా, అజరామరంగా, ఆచంద్రతారార్కంగా..

# యునివర్సిటి స్థాయిలో వరుసగా 7వ సారి రెండు గోల్డ్ మెడల్స్

## కైవసం చేసుకున్న ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల.




**క్రైమ్ కౌంటర్ :** నరసరావుపేట ప్రతి నిధి(జి.యం.కె)- కాకినాడ జేఎన్‌టియూ యునివర్సిటిలో గురువారం జరిగిన 12వ స్నాతకోత్సవంలో స్థానిక ఈశ్వర్ కళాశాల విద్యార్థులు సొప్పరం ఉపేంద్ర,ఆటోమొబైల్ ఇంజనీరింగ్ విభాగంలో మరియు సంకురు వెంకట కల్యాణి, కంప్యూటర్ సైన్స్ అండ్ డిజైన్ విభాగంలో ఈ సారి 2 గోల్డ్ మెడల్స్ సాధించి గవర్నర్ మరియు వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డా"జి.నాగమల్లేశ్వర రావు తెలియజేశారు.
కాగా ఇది కళాశాలకు 2026 వ సంవత్సరం లో 7వ మరియు 8వ గోల్డ్ మెడల్ అని తెలియజేశారు.2015 వ సంవత్సరంలో మొదటి గోల్డ్ మెడల్ అందుకోగా 2017, 2019, 2022, 2024, 2025 వ సంవత్సరాలలో యునివర్సిటి స్థాయిలో వరుసగా 6 గోల్డ్ మెడల్స్ ను కైవసం చేసుకోగా ఈ సారి 2024-2025 సంవత్సరానికి గాను 2026లో ఒకేసారి 2 గోల్డ్ మెడల్స్ తో మొత్తం 8 గోల్డ్ మెడల్స్ ఈశ్వర్ కళాశాల కైవసం చేసుకుందని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి సదరు విధ్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ షేక్. కరీంమోహిద్దీన్ మాట్లాడుతూ తమ కళాశాలకు ఇది ఒక గొప్పవిజయం అని ఈ విద్యాసంవత్సరంలో ఒకేసారి 2 గోల్డ్ మెడల్స్ సాధించడం చాలా గర్వకారణమని తెలియజేశారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా మాట్లాడుతూ 2 గోల్డ్ మెడల్స్ ఒకే విద్యాసంవత్సరంలో రావడం చాలా గర్వంగా ఉందన్నారు.వచ్చే విధ్యాసంవత్సరంలో మిగిలిన విభాగాలలో కూడా గోల్డ్ మెడల్స్ సాధించే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దుతామని తెలిపారు.

క్రైం కౌంటర్ ప్రకాశం

శుక్రవారం 03 ఏప్రిల్ 2026

## ఊపుదంపుడు ఉపన్యాసాలు మాని మహిళా ఉపాధి కార్యక్రమాలు చేపట్టండి

### కూటమి సర్కార్ కు, వైసిపి నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సూచన,



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....** ఊపుదంపుడు ఉపన్యాసాలు మాని రాష్ట్రంలోని నిరుపేద మహిళలకు ఉపాధి కల్పన కార్యక్రమాలు చేపట్టాలని కూటమి సర్కార్ కు వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సూచించారు. రాష్ట్రంలోని మహిళలకు అది చేస్తాం ఇది చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్న కూటమి ప్రభుత్వం ఆచరణలో చేసిందేమీ లేదని విమర్శించారు. ఉత్తుత్తి ప్రకటనలతో మహిళలను ఇంకెన్నాళ్లు మోసం చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలోని మైనార్టీ మహిళల పరిస్థితి చూస్తే మరింత ధారుణంగా ఉందన్నారు. ఆధునిక జీవన విద్దానంలో భార్య,భర్తలు ఉద్యోగాలు చేస్తే గాని పూటగడవని పరిస్థితి. ఇక మైనార్టీ లలో అత్యంత పేదరికంలో ఉన్నారు. చాలిచాలని అదాయంతో పేద మైనార్టీలు మరింత పేదరికంలో నెట్టేయబడుతున్నారు. ఈ పేద మైనార్టీ మహిళలలో అత్యదికంగా నిరక్షరస్యత ఉంది. ఈ జీవనవిధానం వారిని ప్రభుత్వం అన్ని విధాలా సహకరించి ఉపాధి కల్పన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కూటమి ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. మైనార్టీ మహిళలకు ఇంట్లోనే ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పథకాలను అమలు చేయాలని ఆయన సూచించారు. ఇందుకోసం బ్యాంకులతో నిమిత్తం లేకుండా నేరుగా మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.....

## ఐపీఎల్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు.



**క్రైమ్ కౌంటర్ న్యూస..మార్కాపురం జిల్లా..** పొదిలి పట్టణం మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఎస్ఐ సూరెడ్డి రాజేష్ స్ట్రాంగ్ వార్నింగ్.

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే నిర్వాహకులపైనే కాకుండా, ఆడేవారిపై కూడా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం...ఆన్‌లైన్ యాప్‌లు, వాట్సాప్ గ్రూపులు మరియు టెలిగ్రామ్ వేదికగా బెట్టింగ్ నిర్వహించే వారిపై సైబర్ క్రైమ్ విభాగం నిశిత నిఘా ఉంచింది... లాడ్జీలు, హోటళ్లు మరియు అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాయి...

క్రికెట్‌ను క్రీడగా ఆస్వాదించండి. బెట్టింగ్ వ్యసనానికి బానిసలై కష్టపడి సంపాదించిన డబ్బును, విలువైన భవిష్యత్తును పాడు చేసుకోవద్దు... తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ, వారు చెడు మార్గాల వైపు వెళ్లకుండా జాగ్రత్త వహించండి...ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి...

జూదం వల్ల అప్పుల పాలై కుటుంబాలను రోడ్డున పడేయకండి. సామాజిక బాధ్యతగా అందరం కలిసి బెట్టింగ్‌ను అరికడదాం... ఎస్ఐ రాజేష్.....

## ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపు



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన మూడవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు శ్రీ రాజ్, శ్రీ హరి, నవీన్, బాలాజీ మరియు నాగ సాయి బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో "క్వాంటం కంప్యూటింగ్ వర్సెస్ మెషిన్ లెర్నింగ్" అనే పరిశోధన అంశంపై ఆన్‌లైన్ ద్వారా ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ పరిశోధనా పత్రం కళాశాల రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ ముప్పా లక్ష్మణ రావు మార్గదర్శకత్వంలో విద్యార్థులు సిద్ధం చేశారు. ఆధునిక సాంకేతిక అంశాలపై రూపొందించిన ఈ పేపర్ ప్రెజెంటేషన్ సందర్భంగా విశేషంగా ప్రశంసలు అందుకుంది. అంతేకాక, ఈ పరిశోధనా పత్రం స్కోపస్ ఇండెక్స్ జర్నల్‌లో ప్రచురణకు ఎంపిక కావడం విశేషంగా నిలిచింది.

ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ,"విద్యార్థులు ఆధునిక సాంకేతిక రంగాలలో ప్రతిభ కనబరచడం గర్వకారణం. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆశిస్తున్నాము," అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్ రవి కుమార్ మాట్లాడుతూ, "అంతర్జాతీయ వేదికలపై విద్యార్థులు ప్రదర్శన ఇవ్వడం వారి నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది. ఇటువంటి విజయాలు ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయి," అని అన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు ప్రొఫెసర్ ముప్పా లక్ష్మణ రావు బృందాన్ని అభినందించారు.

## పీఎం మోడీను కలిసిన ఒంగోలు ఎంపీ మాగుంట



**ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి,**పార్లమెంట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతికు చట్ట బద్ధత కల్పించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలను ఆంధ్రా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ , ఒంగోలు పార్లమెంట్ సభ్యులుమాగుంట శ్రీనివాసులు రెడ్డి ,సహచర పార్లమెంట్ సభ్యులు తెలియజేశారు.


## చేనేత కార్మికుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి ప్రశంసనీయం

### చేనేత కార్మికులకు ఉచిత కరెంట్ పథకం పత్రాలను లబ్ధిదారులకు అంద జేత



ప్రజలతో మమేకం అయ్యేందుకు 100 రోజులు 100 గ్రామాలు త్వరలో శ్రీకారం!కావలి ఎమ్మెల్యేకావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,దగదర్తి మండలంలోని చెన్నూరు సచివాలయం వద్ద చేనేత కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత కరెంట్ పథకం కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న 36 చేనేత కుటుంబాలకు సంబంధించిన కార్యక్రమంలో కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు, పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నఆయన చేనేత కార్మికులతో ఆప్యాయంగా మమేకమై, వారి సమస్యలను తెలుసుకున్నారు. చేనేత కార్మికుల జీవన విధానం, వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ వారికి భరోసా ఇచ్చారు. చేనేత వృత్తి మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. చేనేత కార్మికులు తమ చేతులతో నేసే ప్రతి చీరలో, ప్రతి వస్త్రంలో వారి కష్టం, నైపుణ్యం, కళాత్మకత ప్రతిఫలిస్తుందని అన్నారు. వారు కేవలం కార్మికులు మాత్రమే కాకుండా, దేశ సంపదను సృష్టించే నిజమైన శిల్పులు అని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 50 సంవత్సరాలకే పెన్షన్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేయడం ఎంతో సంతోషకరమని ఎమ్మెల్యే తెలిపారు.. ఈ పథకాల ద్వారా చేనేత కుటుంబాలు ఆర్థికంగా బలపడటమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. చేనేత కార్మికులు తమ కళతో దేశానికి, రాష్ట్రానికి గుర్తింపు తీసుకువస్తున్నారని, వారి కృషి వల్లే మన సంప్రదాయ వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా గౌరవం పెరుగుతోందని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ప్రోత్సహించి, వారి వృత్తిని గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కరెంట్, పెన్షన్ వంటి పథకాలు తమకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, తమ జీవనోపాధికి ఇది పెద్ద ఊరటగా మారిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలనుతెలియజేస్తూ, ఆయనకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై ఆయన , త్వరలో నియోజకవర్గంలో "వంద రోజులు -- 100 గ్రామాలు" కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి రైతు, ప్రతి కార్మికుడు అభివృద్ధి చెందేలా కృషి చేయడం తన లక్ష్యమని తెలిపారు. చేనేత కార్మికుల పట్ల తనకు ప్రత్యేకమైన అభిమానముందని, వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. చేనేత వృత్తి నిలబెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ రంగం అభివృద్ధి చెందితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు, చేనేత కార్మికులు, తదితరులు భారీగా పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న.. బొల్లా నరసింహారావు (పామూరు మండల టిడిపి అధ్యక్షుడు)



**పామూరు, ఏప్రిల్ 2, క్రైం కౌంటర్** కడప పట్టణానికి చెందిన కసిరెడ్డి ఓబుల్ రెడ్డి "నూతన గృహ ప్రవేశం"కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, పి. సి.పల్లి మండల టిడిపి అధ్యక్షుడు వేమూరి రామయ్య,పామూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు యస్. డి అమీర్ బాబు, పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఆటిజం పై అపోహాలు వీడాలి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**పిల్లలలో వయసుకు తగ్గట్టు మానసిక ఎదుగుదల లేకపోవడమే ఆటిజమని, ఆటిజం పై అపోహాలు వీడాలని తల్లిదండ్రులకు ఐఈఆర్పీ కూనం ఉదయలక్ష్మి సూచించారు. పట్టణంలోని యిస్కాలవారివీది ఆదర్శ పాఠశాలలోని భవిత కేంద్రంలో ఆటిజం పై అవగాహన కార్యక్రమం స్థానిక హెచ్ఎం దివి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీ ఉదయలక్ష్మి మాట్లాడుతూ ఆటిజం లక్షణాలు ఉన్న పిల్లల్లో మెదడులోని కొంత భాగం సరిగా పనిచేయదని, అందువల్ల వాళ్లు మామూలు పిల్లలతో పోలిస్తే కొన్ని విషయాల్లో వెనకబడిపోతారని తెలిపారు. ఇలాంటి పిల్లలు సమాజంలో అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఆటిజం లక్షణాలు రెండు నుంచి మూడేళ్ల వయసులోనే కనిపిస్తాయని, తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఆటిజం లక్షణాలు ఉన్న పిల్లలను భవిత కేంద్రంలో చేర్పించాలని కోరారు. ఇలాంటి పిల్లలకు భవిత కేంద్రం అండగా నిలుస్తుందని చెప్పారు. మానసికంగా, శారీరకంగా ఎదిగేందుకు భవితా కేంద్రం ఎంతగానో దోహదపడుతుందన్నారు. సరిగ్గా మానసిక ఎదుగుదల లేని పిల్లలను భవిత కేంద్రంలో చేర్పించడం ద్వారా వారు మానసికంగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆయా అరుణ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో పట్టాదారు పాసుపుస్తకాలు తహసీల్దార్ తో కలిసి పంపిణీ చేసిన బైరెడ్డి, దారపనేని



**పామూరు, ఏప్రిల్ 2, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో గురువారం గ్రామసభలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు ప్రారంభించారు. ఈ పట్టాదారు పాసు పుస్తకాలను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిలు పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తి అయిన గ్రామాలలో గత ప్రభుత్వంలో జగన్ బొమ్మలతో పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారని, దానివలన రైతులలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అయిందని, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని అధికారంలోకి రాగానే రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలకి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు గ్రామసభలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు కొత్త రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తుందని భూ సమస్యలను పరిష్కరించి క్యూఆర్ కోడ్ కలిగిన ఈ పాస్ పుస్తకాలను గ్రామసభల ద్వారా అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వగ్గంపల్లి మాజీ సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, గ్రామ టిడిపి అధ్యక్షులు బైరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ చావా సుబ్బారావు, టిడిపి మండల మాజీ ఉపాధ్యక్షులు రెక్కల వెంకటరమణారెడ్డి, భూత్ ఇంచార్జ్ చావా రాజేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ ఎలికా నాగ శేషులు, బైరెడ్డి సుధాకర్ రెడ్డి, చావా హరికృష్ణ, హజరత్ వలి, నాయబ్ , సైపుల్ల,వీఆర్వో కుమార్, రీ సర్వే డిటి లావణ్య, ఆర్ ఐ పురుషోత్తం రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులుఅన్యాయం! వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్

**నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** సెంట్రల్ జైలులో రాష్ట్ర కార్యదర్శి , జిల్లాసెంట్రల్ బ్యాంకు మాజీ చైర్మన్, కందుకూరు నియోజకవర్గం పరిశీలకులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిను పరామర్శించిన మాజీ కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ,వెంకటగిరి నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ నేదురమల్లీ రామ్ కుమార్ రెడ్డి , వైస్సార్సీపీ నాయుకులు గురువారం పరామర్శించారు.కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి గారిని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం దుర్మార్గం అన్యాయశీ అని చెప్పారు. కూటమిపాలనలో ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తున్నారనీ పేర్కొన్నారు.కూటమి నాయకులు పెట్టించే అక్రమ కేసులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎవరూ భయపడటం లేదనీ తెలియజేశారు సత్యనారాయణ రెడ్డి జైల్ లో ధైర్యంగా ఉన్నారనీ తెలిపారు.రాష్ట్రంలో, జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీద కక్షపూరితంగా కేసులను పెట్టి జైలుకు పంపుతున్నారనీ వివరించారు.సత్యనారాయణ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇసుక రీచ్ ను పరిశీలించి అక్కడ జరుగుతున్న అవినీతి పై ప్రశ్నించారు .కూటమి నాయకుల అవినీతి, అక్రమాలను, ప్రశ్నిస్తే అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు, కేస్ తో సంబంధంలేని సెక్షన్లు నమోదు చేసి సత్యనారాయణ రెడ్డి ని జైలుకు పంపారనీ అన్నారు.చంద్రబాబు నాయుడు పాలనలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు, తప్పుడు సెక్షన్ లు ఎలా పెట్టాలో ఏ విధంగా ఫిర్యాదు చేయాలో పైనుండే చెబుతున్నారనీ తెలిపారు పోలీసులు కూటమి నాయకులు చెప్పిన విధంగా ఫిర్యాదు తీసుకొని సెక్షన్లు నమోదు చేసి అక్రమ అరెస్టులు చేస్తున్నారనీ తెలియజేశారు.టిడిపి నేతలు చేస్తున్న ఆకృత్యాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నా చంద్రబాబు నాయుడు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నాడనీ చెప్పారు.కూటమి నాయకులకు ఒక న్యాయం, వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీకి నాయకులకు ఒక న్యాయమా సత్యనారాయణ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ గా పని చేస్తూ కూటమి నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ఎదిరిస్తూ పేదలకు అండగా నిలుస్తుంటాడనీ అన్నారు. కూటమి నాయకులు అక్రమ కేసులతో భయపెట్టినంత మాత్రాన భయపడేవాళ్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఎవరూ లేరనీ స్పష్టం చేశారు. కూటమి పాలనలో అన్యాయాలకు పాల్పడేవారికి రేపు అనేది ఒకటి ఉందని నాయకులు మర్చిపోవచ్చు కానీ అధికారులు మర్చిపోవద్దనీ సూచించారు.అధికారులు రిటైర్ అయినా సరే మీ అక్రమాలు మీద విచారణ జరిపి చర్యలను తీసుకుంటామనిహెచ్చరించారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేసి అక్రమ కేసులను పెడుతున్నారనీ తెలిపారు.పోరాడడం మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి మాకు ఇచ్చిన ధైర్యం అన్నారు.కూటమి నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా నిలిచి పోరాడుతూ ఉంటామని చెప్పారు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మీద జరిగిన దాడి, ఆయన మీద నమోదు చేసిన అక్రమ కేసులను ఖండిచారు.

# అమరావతికి చట్టబద్ధతపై ప్రజల హర్షం




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** రాష్ట్ర రాజధాని అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూపట్టణంలో గురువారం సాయంత్రం పెద్ద ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో కూటమి పార్టీల ఆధ్వర్యంలో ఉత్సవ ర్యాలీ గురువారంజరిగింది. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు కార్యక్రమం కొనసాగగామూడు పార్టీల నేతలు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. మోదీ, చంద్రబాబు న్యాయకత్వం వర్ధిల్లాలి, జై అమరావతి అంటూ నినాదాలు చేశారు.ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ శాసనసభ్యులు దివి శివరాం సహా పలువురు నేతలు పూలమాలవేసి ర్యాలీ ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద శివరాం మాట్లాడుతూ రాజధాని కోసం 33 వేలఎకరాలు ఇచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టినా, రాజధానిని అడ్డుకోవాలని చూసినా, చివరకు ధర్మమే గెలిచిందన్నారు. ప్రధానమంత్రి మోడీ సహకారంతో పార్లమెంటు ఉభయ సభల్లో రాజధానికి చట్టబద్ధత ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టుదలతో, భావితరాల భవిష్యత్తు కోసం అమరావతిని విశ్వ నగరంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ప్రజలంతా ఆయనకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంట్ తీర్మానం పట్ల ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తుంటే జగన్ మాత్రం ఇంకా సిగ్గు లేకుండా ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. అమరావతి పూర్తయితే తనకు రాజకీయ భవిష్యత్తు ఉండదని జగన్ భయపడుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి ఇక తిరుగు లేదన్నారు. మరోసారి జగన్ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదన్నారు. నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు మాట్లాడుతూ అమరావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు, రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేరిందన్నారు. కేంద్రం సహకారంతో రాజధాని అత్యద్భుతంగా తయారవుతోందని ప్రశంసించారు. కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాణాసంచా కాలుస్త స్వీట్లు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, నార్నే రోశయ్య, ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, గోచిపాతల మోషే, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, ఐటిడిపి అధ్యక్షుడు షేక్ మున్నా, బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, వడ్డేళ్ళ రవిచంద్ర, షేక్ సలాం, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, మహిళా నేతలు తల్లపనేని పార్వతి, శ్రీలక్ష్మి అత్తంటి శ్రీలక్ష్మి, దాక్షాయణి, మీనా, సృజన, నారాయణమ్మ, సోమమ్మ, అన్ని వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ఒంగోలు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ పి కొల్లి శ్రీనివాసరావు కు రాబడిన సమాచారం మేరకు ఒంగోలు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ రాఘవ రావు, ఎస్ ఐ నాగేశ్వరావు ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ విజయ్ భాస్కర్ సిబ్బంది కందుకూరు పట్టణం లోని కుసుమ ఎలక్ట్రానిక్స్ లోఓనర్ కొల్లూరు శ్రీనివాసరావు తండ్రి మాలకొండయ్య అను వ్యక్తి అక్రమంగా కమర్షియల్ 34 సిలిండర్స్ నిల్వవుంచి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఎటువంటి అనుమతులు, లైసెన్స్ లేకుండా సిలిండర్ లను నిల్వవుంచి అధిక దర్లకు అమ్ముచునట్లు, అంతట వాటిని సీజ్ చేసి సుచిత భారత్ గ్యాస్ ఏజెన్సీ కందుకూరు అప్పగించారు.సిలిండర్ లను అక్రమ నిల్వ అధిక ధరలకు అమ్ముచున్నట్లు నిర్ధారించి, శ్రీనివాసరావు పైన తగు చర్య నిమిత్తం కొరకు 6(ఏ )కేసు ను ఒంగోలు జాయింట్ కలెక్టర్ కోర్ట్ లో నమోదు చేయుటకు నిర్ధారించారు.



# మహంకాళి కొండమ్మకు ఘనంగా నివాళులర్పించిన దారపనేని



**పామూరు, ఏప్రిల్ 2, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామ వాస్తవ్యులు మహంకాళి వెంగయ్య సతీమణి మహంకాళి కొండమ్మ (74) మృతి చెందారు. మహంకాళి కొండమ్మ భౌతికాయాని కి గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ మహంకాళి కొండమ్మ మంచితనానికి మారుపేరు అని, ప్రతి వ్యక్తిని ఆప్యాయంగా పలకరించే గుణవంతురాలు ని, గ్రామంలో అజాతశత్రువు గా పేరు ప్రఖ్యాతులు గడించారని పేర్కొన్నారు. కొండమ్మ కుటుంబ సభ్యులకు దారపనేని ప్రగాఢ సానుభూతి తెలిపారు. మోపాడు రిజర్వాయర్ వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహారావు, మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, వచ్చావా పెద పేరయ్య, దేవరపు మాల్యాద్రి, పచ్చావ వెంకటేశ్వర్లు (బాబు) మహంకాళి రాజేంద్ర, మహంకాళి మాల్యాద్రి, మహంకాళి ప్రకాష్ రావు, మద్దినేని ఎరుకలయ్య, మన్నెం దరేంద్ర, కల్లూరి ఖాజా మస్తాన్, బంధుమిత్రులు ,శ్రేయోభిలాషులు మహంకాళి కొండమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

# కోదండ స్వామి బ్రహ్మోత్సవాలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని పెద్ద బజారులో కొలువుతీరి ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగముగా మోహిని అవతారంలోఊరేగింపు కార్యక్రమం గురువారం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించి తరించారు అనంతరం స్వామివారి మహా ప్రసాదాన్ని వితరణ చేశారు.




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** మండలం లోని ఓగూరు సమీపంలో జాతీయ రహదారిపై గొట్టిపాటికి కిచెన్ వద్ద రోడ్డు ప్రమాదం బుధవారం జరిగింది. సింగరాయకొండ నుంచి కందుకూరు వస్తున్న బైక్ ముందు వెళుతున్న లారీని ఢీ కొట్టింది. బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు విద్యార్థులకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఇద్దరికీ సీరియస్ గా ఉ ండడంతో ఒంగోలు తరలించారు. ఇద్దరూ కందుకూరులోని ప్రతిభ కాలేజీలో ఈ ఏడాది ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలు రాశారు. వీరిని సింగరాయకొండ గ్రామానికి చెందిన సుల్తాన్ బాషా, యోనోష్ గా గుర్తించారు.

# పలుకూరులో క్లోరినేషన్ కార్యక్రమం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,** మండల పరిధిలోని పలుకూరు జల సురక్ష మిషన్ లో భాగంగా ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు లో గురువారశీ క్లోరి నేషన్ ,నూతన వాల్యూ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలుకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న , వాటర్ లైన్ మ్యాన్ పాల్గొన్నారు.

క్రైం కౌంటర్
విజయవాడ

# పునాధి నుండి పునరుజీవం వరకు మోడీ అండ "







**ఎలూరు జిల్లా ముదినేపల్లి::::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::**:పునాధి నుండి పునరుజీవం వరకు మోడీ అండ "అంధ్ర రాష్ట్రానికి అమరావతి రాజధానిగా కేంద్రం ఆమోదంపై ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్న కోటప్రోలు కృష్ణ" ముదినేపల్లి లో బి.జే.పీ.పార్టీ కార్యాలయంలో అంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధానిగా అమరావతిని గత ప్రభుత్వం కుట్రపన్ని నిర్వీర్యం చేసి ప్రజల్ని మభ్యపెట్టి స్వలాభం కోసం రాజధాని లేని రాష్ట్రం గా చిత్రీకరించిందని,ఎన్.డీ.ఏ.కూటమి ప్రభుత్వానికి మద్దత్తుగా బి.జే.పీ.ప్రభుత్వం ద్వారా కేంద్రంలో ఆంధ్రరాష్ట్రానికి అమరావతి రాజధానిగా ఆమోదంచటానికి బి.జే.పి.పార్టీ ద్వారానే సాధ్యమైందని, ఆంధ్ర రాష్ట్రప్రజలకు అన్నివేళలా, ప్రజలందరికి ఎన్నో ప్రభుత్వ పధకాలని అందిస్తూ ప్రతి ఒక్క కుటుంబానికి ఆసరాగా నిలబడుతూ ఎనలేని కృషి చేస్తోందని,ప్రపంచ దేశాలతొ ధీటుగా భారత దేశం అగ్రగామిగా చరిత్రలో నిలబెట్టేందుకు బి.జే.పీ.పార్టీ ద్వారా మోడీ యేనలేని కృషి,పట్టుదలలతో కూడిన సేవ చేస్తున్నారని,తొందరలోనే బి.జే.పీ.పార్టీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించేందుకు దేశంలోని బి.జే.పీ.కుటుంబ సభ్యులందరు తమవంతుగానిస్వార్ధంగా సేవచేస్తున్నారని,ముందుచూపుతో చంద్రన్న ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న కృషి,పట్టుదలతొనూ,పవన్ కళ్యాణ్ ఆశయం,మద్దత్తులతో,బి.జే.పీ.పార్టితో పొత్తు పెట్టుకొని ఎన్.డీ.ఏ.కూటమిగా ప్రజలకు చేరువై ప్రభుత్వం ద్వారా ప్రజాసేవకే అంకితభావంతో ముందుకు నడిపిస్తూన్న కూటమి ప్రభుత్వం సాధించిన తొలి విజయమని,ఆంధ్రరాష్ట్రానికి మహార్ధశ పట్టీదని అమరావతి రాజధాని గా అభివృద్ధి పదంలో దుసుకు వెళుతుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచి, బి.జే.పీ. ప్రభుత్వానికి,ప్రధాని మోడీ,సీ.ఏం.చంద్రన్న, డిప్యూటీ సీ.ఏం.పవన్ కళ్యాణ్ ల సహకారంతోనే సాధ్యమైనదని ,అమరావతి రాజధానిగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించటంపై ఎన్.డీ.ఏ.కూటమి నాయకులుకి,కార్యకర్తలకి, ప్రజలందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసిన బి.జే.పీ.సీనియర్ నాయకులు కోటప్రోలు కృష్ణ.

# పేర్ని నాని, కిట్టుకి పోలీసు అధికారుల సంఘం వార్నింగ్



**క్రైం కౌంటర్ ప్రతినిధి,** మచిలీపట్నం, ఏప్రిల్ 02: బందరులోని స్థానిక పోలీసుల పట్ల మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని, ఆయన కుమారుడు పేర్ని కిట్టు వ్యవహరించిన తీరుపై జిల్లా పోలీస్ అధికారుల సంఘం సీరియస్ అయింది. వీరి వ్యాఖ్యలను జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జైపాల్ ఖండించారు. గురువారం బందరులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జైపాల్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖను బెదిరిస్తూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్ట దెబ్బతీసేలా పేర్ని నాని, కిట్టు వ్యాఖ్యలతోపాటు చర్యలు ఉన్నాయంటూ మండిపడ్డారు.మచిలీపట్నంలో అక్రమ కట్టడం కూల్చివేత సమయంలో పేర్ని నాని కుమారుడు పేర్ని కిట్టు స్థానిక సీఐపై దురుసుగా, అమర్యాదగా మాట్లాడిన మాటలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీస్ శాఖ ఎవరి ఒత్తిళ్లకు లొంగి పని చేయదన్న విషయాన్ని ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన పేర్ని నాని తెలుసుకుంటే బాగుంటుందన్నారు. పోలీసులపై ఆరోపణలు చేసేటప్పుడు వాస్తవాలు తెలుసుకుని చేయాల్సి ఉందంటూ వారికి జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జైపాల్ సూచించారు. అక్రమ కట్టడం కూల్చి వేసే సమయంలో మున్సిపల్ కమిషనర్ రాతపూర్వకంగా భద్రత కల్పించాలని పోలీసులను కోరారని వివరించారు. అందులో భాగంగానే అక్కడ శాంతిభద్రతలకు విఘాతం లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారన్నారు. బందోబస్తులో భాగంగా విధుల్లో ఉన్న ఇనగుదురుపేట సీఐ పట్ల పేర్ని కిట్టు అగౌరవంగా మాట్లాడారని పేర్కొన్నారు. కిట్టు చర్యలు, వ్యాఖ్యలను ఖండించాల్సిన ఆయన తండ్రి పేర్ని నాని మీడియా ముందుకు వచ్చి సీఐపై అవమానీయంగా వ్యాఖ్యలు చేశారని తెలిపారు.మీ కార్యకర్తలను సంతోష పరిచే విధంగా మీ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. గత రెండేళ్లుగా పోలీసులను లక్ష్యంగా చేసుకుని మీరు చేసే వ్యాఖ్యలు ఎంత వరకు సమర్ధనీయమని మాజీ మంత్రి పేర్ని నాని, కిట్టును జైపాల్ ప్రశ్నించారు. పోలీసులపై ఇదే విధంగా వ్యాఖ్యలు చేస్తే మీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని పేర్ని నాని, కిట్టుకు జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు వార్నింగ్ ఇచ్చారు.

# రంగా- రాధా మిత్రమండలిని బలోపేతం చేస్తాం..





**అభిమానుల సంక్షేమమే లక్ష్యంగా కృషిచేస్తాం..**
**అన్నయ్యతో ఎలాంటి విభేదాలు లేవు, అన్నయ్య ఆశీస్సులు నాకు ఎప్పుడూ ఉంటాయి..**
**కొండపల్లి వంగవీటి కుటుంబానికి పుట్టినిల్లు లాంటిది..**
**కొండపల్లికి ఆహ్వానించిన అల్తాఫ్ బాబాకు ధన్యవాదాలు..**
**వంగవీటి మోహన్ రంగ కుమార్తె ఆశాకిరణ్**
**శ్రీ శిరిడి సాయిబాబా మందిరం అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఆశాకిరణ్..**

**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటి,ఏప్రిల్ 02(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):**పేద ప్రజల ఆరాధ్య దైవం వంగవీటి మోహన్ రంగ అని ఆయన అభిమానుల సంక్షేమమే లక్ష్యం గా ప్రయాణం చేస్తున్నానని, రంగా అభిమానుల ఆలోచన ప్రకారం తన రాజకీయ రంగ ప్రవేశం ఉంటుందని స్పష్టం చేశారు వంగవీటి రంగా కుమార్తె ఆశాకిరణ్. కొండపల్లిలో హజ్రత్ సయ్యద్ షాబుఖారి నిత్య అన్నదాన లంగర్ఖానా ద్వారా షిరిడి సాయిబాబా మందిరం అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు ఆశాకిరణ్. ఈ సందర్భంగా ఆమెకు ఘన స్వాగతం పలికారు. బీ కాలనీ వద్దగల రంగా విగ్రహానికి ఆశ కిరణ్ మరియు అల్తాఫ్ బాబా పూలమాలవేసి నివాళులర్పించారు. సాయి బాబా గుడి లో ధర్మకర్త రాంబాబు ఆశకిరణ్ దంపతులను బాబా కండువా మరియు చిత్రపటం తో సత్కరించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆప్యాయంగా మహిళలకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా అభిమానులు తెలుగు రాష్ట్రాలలో, అన్ని పార్టీలలో, కుల మతాల అతీతంగా ఉన్నారని అన్నారు. వారి సంక్షేమం చూడవలసిన బాధ్యత రంగా కుమార్తెగా తనపై ఉందని అన్నారు. అందుకే రంగా– రాధా మిత్రమండలిని బలోపేతం చేస్తూ రంగా అభిమానులను ఏకతాటిపై తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. రంగా కు రాధా తాను రెండు కళ్ళు లాంటి వాళ్ళమని తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, తన ప్రయాణానికి అన్నయ్య పూర్తి మద్దతు ఉందని అన్నారు. రంగా అభిమానులను అందరితో చర్చించిన తర్వాత రాజకీయ రంగ ప్రవేశంపై నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. కొండపల్లి వంగవీటి కుటుంబానికి పుట్టినిల్లు లాంటిదని, ఇక్కడికి రావడం, ప్రజల ఆప్యాయత చూస్తుంటే సంతోషకరంగా ఉందని చెప్పారు. కొండపల్లి ఆహ్వానించిన సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా కు ధన్యవాదాలు తెలిపారు. అల్తాఫ్ బాబా మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే శ్వాసగా జీవించిన రంగా తన అభిమానులకు, పేద ప్రజలకు సేవలు అందించాలన్నా లక్ష్యంతో ముందుకొచ్చిన ఆశాకిరణ్ ను అభినందించారు, షాబుఖారి బాబా, షిరిడి సాయిబాబా, ఏసుప్రభు ఆశీస్సులతో ఆమె ఉన్నత స్థాయి పదవులు అధిరోహించి తండ్రికి తగ్గ కూతురు లాగా పేద ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. తాము సూఫీ ఇజాన్ని ఆచరిస్తూ దైవమార్గంలో ఉన్నామని,సేవ చేయటమే తన లక్ష్యమని తమకు ఎలాంటి రాజకీయాలతో సంబంధం లేదని విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం తెలిపారు.

# పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ పూర్తి.. సీఎం చంద్రబాబు ట్వీట్.






**అమరావతి, ఏప్రిల్ 02 క్రైమ్ కౌంటర్ న్యూస్):** పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి కావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. పోలవరం నిర్మాణంలో మరో కీలక ఘట్టం పూర్తయ్యిందని అన్నారు. డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని తక్కువ సమయంలోనే పూర్తి చేయడాన్ని ప్రశంసించారు. ఈ మేరకు ఇరిగేషన్ శాఖ, ఇంజనీర్లకు అభినందనలు తెలిపారు. 2027 పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.సీఎం చంద్రబాబు ట్వీట్ ఇదే..'ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో నేడు మరో కీలక ఘట్టం పూర్తయ్యింది. ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన 1,372 మీటర్ల పొడవైన 'డయాఫ్రం వాల్' నిర్మాణాన్ని తక్కువ సమయంలో పూర్తి చేసిన ఇరిగేషన్ శాఖ అధికారులకు, ఇంజనీర్లకు అభినందనలు. దీనికి సహకరించిన కేంద్ర సంస్థలు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిధులకు ధన్యవాదాలు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డి–వాల్ దెబ్బతినడంతో అదనంగా రూ.1000 కోట్లు వెచ్చించి నిర్మించాం. డయాఫ్రం వాల్ పూర్తి కావటంతో ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ (జుజ=ఖీ) డ్యామ్ పనులు వేగవంతం అవుతాయి. ఇప్పటికే ప్రకటించినట్లు అన్ని పనులు పూర్తి చేసి 2027 పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితమిస్తాం' అంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి.. ఇంజనీర్లను సన్మానించిన మంత్రి

పోలవరం, ఏప్రిల్ 02: ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తయిందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2027 కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే లక్ష్యంతో డయాఫ్రం వాల్ పూర్తయి మెయిన్ డ్యామ్ పనులు జరుగుతున్నాయన్నారు. గురువారం పోలవరం ప్రాజెక్టు వద్ద పూర్తయిన డయాఫ్రం వాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. 1,372 మీటర్ల పొడవైన డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని 440 రోజుల్లో పూర్తి చేశామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 18 నెలలు శ్రమించి నిర్మించిన డయాఫ్రం వాల్‌ను గత జగన్ ప్రభుత్వం విధ్వంసం చేసిందని గుర్తు చేశారు. జగన్ విధ్వంసానికి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి అదనంగా మరో రూ.1000 కోట్లు ఖర్చు అయిందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2025 జనవరి 18వ తేదీన ఈ డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు ప్రారంభించి.. ఈ రోజు పూర్తి చేశామని వివరించారు. 2020 ఆగస్టులో వచ్చిన వరదలకు డయాఫ్రం వాల్ దెబ్బతింటే, 2021 జూన్, అదే ఏడాది డిసెంబర్, 2022 జూన్‌లో దీనిని పూర్తి చేస్తామని వైఎస్ జగన్ అసెంబ్లీలో చేసిన ప్రకటనలను ఈ సందర్భంగా మంత్రి ప్రస్తావించారు.



ప్రాజెక్టుకు డయాఫ్రం వాల్ ఉందో లేదో తెలియని స్థితిలో నాటి ముఖ్యమంత్రి జగన్ ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విధ్వంసమైన పోలవరం ప్రాజెక్టు పనులను సీఎం చంద్రబాబు గాడిలో పెట్టారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ప్రాజెక్టు డయాఫ్రం వాల్ పూర్తి కావడంతో.. ఈ నిర్మాణంలో భాగమైన ఇంజనీర్లు, సిబ్బందిని మంత్రి నిమ్మల రామానాయుడు సన్మానించి.. వారికి స్వీట్లు తినిపించారు



# నిర్మాతగా వరుస హిట్స్..

మెగా వారసురాలిగా వెండితెరకు పరిచయమైన నిహారిక కొణిదెల, ప్రస్తుతం టాలీవుడ్‌లో బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాణిస్తున్నారు. కేవలం నటనకే పరిమితం కాకుండా, నిర్మాతగానూ రాణిస్తున్నారు. 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై విలక్షణమైన చిత్రాలను నిర్మిస్తూ నిర్మాతగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. తాజాగా ఆమె నిర్మాణంలో రూపొందిన 'రాకాస' సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలోనే కొద్ది రోజులుగా ఈ మూవీ ప్రమోషన్లలో పాల్గొంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, లక్ష్యాలు, వ్యక్తిగత అనుభవాల గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.యూట్యూబ్ వెబ్ సిరీస్‌లతో తన ప్రయాణాన్ని ప్రారంభించిన నిహారిక, అతి తక్కువ సమయంలోనే వెండితెర నిర్మాతగా ఎదిగారు. ఆమె నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రం ఘనవిజయం సాధించడంతో పాటు, పరిశ్రమకు పలువురు కొత్త నటీనటులను పరిచయం చేసింది. "కేవలం వారసత్వం ఉంటే సరిపోదు, ప్యాషన్ ఉంటేనే ఇండస్ట్రీలో రాణించగలమని" ఆమె నమ్ముతారు. తాజాగా ఏప్రిల్ 3న విడుదల కానున్న 'రాకాస' చిత్రంపై ఆమె ఎంతో నమ్మకంగా ఉన్నారు. సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ హర్రర్ కామెడీ ఫాంటసీ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతినిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. మానస శర్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు.

నటిగా తన ప్రయాణం గురించి మాట్లాడుతూ.. పాత్ర చిన్నదా, పెద్దదా అని కాకుండా, కథలో దానికి ఉన్న ప్రాధాన్యతను మాత్రమే చూస్తానని నిహారిక స్పష్టం చేశారు. కొన్నిసార్లు దర్శకులు తాను కేవలం హీరోయిన్ రోల్స్ మాత్రమే చేస్తానని భావించి కొన్ని మంచి స్క్రిప్టులు తీసుకురావడం లేదని, అది తనను కాస్త బాధకు గురిచేస్తోందని పేర్కొన్నారు. "సుహాస్ వంటి చిన్న హీరోల పక్కన నటించనని కొందరు ముందే ఊహించుకుంటున్నారు, కానీ కథ బాగుంటే ఎవరితోనైనా నటించడానికి నేను సిద్ధం" అని ఆమె వెల్లడించారు. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళ చిత్ర పరిశ్రమలోనూ మంచి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. తనపై వచ్చే విమర్శలను పట్టించుకోవడం మానేశానని, తనకు నచ్చిన పనిని తాను చేస్తూనే ఉంటానని నిహారిక ధీమాగా చెప్పారు. మంచి పాత్రలు వస్తే నటించడానికి తాను ఎప్పుడూ సిద్ధమేనని ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.



# ఒంట్లో కొవ్వును కరిగించే అద్భుతమైన కూరగాయ.

నేటి ఆధునిక జీవనశైలిలో అనేక ఆరోగ్య సమస్యలు సాధారణమయ్యాయి. ఊబకాయం, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అంతర్గత కొవ్వు పేరుకుపోవడం వంటివి వీటిలో కొన్ని. తక్కువ తిన్నా బరువు పెరుగుతున్నామని ఆందోళన చెందుతున్న వారికి, ఉద్యోగ వ్యాపారాలు చేసుకుంటూ ఎక్కువ కార్బోహైడ్రేట్ల ఆహారం తీసుకుంటున్న వారికి.. సొరకాయను అద్భుతమైన పరిష్కారంగా సూచిస్తున్నారు ఆయుర్వేద నిపుణులు.. అధిక కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారాలను "ఎనిమీ డైట్స్"గా, తక్కువ కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారాలను "ఫ్రెండ్లీ డైట్స్"గా గుర్తించాలి. ప్రకృతిలో అతి తక్కువ కార్బోహైడ్రేట్లు ఉన్న కూరగాయలలో సొరకాయ అత్యుత్తమమైనదని సొరకాయ అని చెబుతున్నారు.

చాలా మంది సొరకాయను ఒక "పసరు కూరగాయ"గానో లేదా రోగులు మాత్రమే తినే ఆహారంగానో భావిస్తారు. అయితే, సొరకాయ వెనుక దాగి ఉన్న ఆరోగ్య రహస్యాలు తెలిస్తే, ప్రతి ఒక్కరూ దీనిని నిత్యం ఆహారంలో చేర్చుకోవడానికి ఆసక్తి చూపుతారు. 100 గ్రాముల సొరకాయ ముక్కలలో 96 శాతం నీటి శాతమే ఉంటుంది. ఈ నీరు మినరల్స్ తో కూడుకుని ఉండటం విశేషం..

పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు:

తక్కువ క్యాలరీలు, తక్కువ కార్బోహైడ్రేట్లు: 100 గ్రాముల సొరకాయ ముక్కలలో కేవలం 12 క్యాలరీలు మాత్రమే ఉంటాయి. దీనిలోని కార్బోహైడ్రేట్ల శాతం 2.5 గ్రాములు. ప్రోటీన్ 0.3 గ్రాములు, ఫ్యాట్ 0.1 గ్రాములు ఉంటాయి. ఇవి దాదాపు లేనట్లే. ఇది బూడిద గుమ్మడికాయతో సమానంగా అతి తక్కువ కార్బోహైడ్రేట్లు కలిగిన కూరగాయ.

బరువు తగ్గడానికి సహాయం: తక్కువ క్యాలరీలతో పాటు అధిక నీటిశాతం (96 శాతం) ఉండటం వల్ల సొరకాయ ఆకలిని నియంత్రించి, పొట్టను నింపుతుంది. అర కిలో సొరకాయ కూర 60 క్యాలరీలు మాత్రమే అందిస్తుంది. ఇది ఒక చిన్న కాఫీ కప్పుతో పోలిస్తే తక్కువే. కాఫీలో పాలు, పంచదార వల్ల క్యాలరీలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువ. సొరకాయ తక్కువ క్యాలరీలతో నిండిన ఆహారం కాబట్టి, ఎంత తిన్నా బరువు పెరగకుండా, శరీరంలోని కొవ్వును కరిగించడానికి దోహదపడుతుంది.

మధుమేహం నియంత్రణ: తక్కువ కార్బోహైడ్రేట్లు, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కారణంగా సొరకాయ మధుమేహాన్ని నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రోజుకు అర లేదా ముప్పావు కిలో సొరకాయ కూరను పుల్కాతో కలిపి తినడం ద్వారా పోస్ట్ లంచ్ షుగర్ స్థాయిలు అదుపులోకి వస్తాయని పేర్కొంటున్నారు.

మూత్రవిసర్జనను పెంచి, యూరినరీ ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది: సొరకాయ డైయూరిటిక్ లక్షణాలను కలిగి ఉంది. ఇది మూత్రవిసర్జనను పెంచుతుంది. దీనివల్ల శరీరంలోని



అధిక నీరు బయటకు పోయి, నీరు నిలవకుండా బరువు తగ్గడానికి తోడ్పడుతుంది. అలాగే, మూత్రనాళ ఇన్ఫెక్షన్లు (యూరినరీ ఇన్ఫెక్షన్స్), కిడ్నీలో రాళ్లను తగ్గించడానికి కూడా సొరకాయ ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు.


ఆసిడిటీ నియంత్రణ: సొరకాయలో ఉండే మినరల్స్, నీటిశాతం శరీరంలో క్షార స్వభావాన్ని (ఆల్కలనిటీ) పెంచుతాయి. దీనివల్ల అధిక ఆమ్లత్వం (హైపర్ ఎసిడిటీ), పొట్టలో మంట, అల్సర్ ఫార్మేషన్ వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్, పంచదార ఉత్పత్తులు శరీరంలో ఆమ్లత్వాన్ని పెంచి హాని కలిగించగా, సొరకాయ జ్యూస్ వంటివి క్షార స్వభావాన్ని పెంచి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

రసాయనాలు లేని కూరగాయ: సొరకాయ చెట్లకు పురుగు మందులు కొట్టాల్సిన అవసరం లేదు. ఎందుకంటే వాటికి పురుగులు పట్టవు. ఎరువులు కూడా పెద్దగా అవసరం లేకుండానే కాయలు కాస్తాయి. అందువల్ల ఇది సురక్షితమైన, రసాయన రహిత ఆహారం.

సొరకాయను ఆహారంలో ఎలా చేర్చుకోవాలి?..

సొరకాయను కూరగా వండుకుని, లేదా జ్యూస్ రూపంలో తీసుకోవచ్చు. జ్యూస్ చేసేటప్పుడు లేత సొరకాయ తొక్కను తీయకుండానే వాడవచ్చు. చిన్నపిల్లలకు కూడా చిన్నప్పటి నుంచే సొరకాయ కూరలను అలవాటు చేయడం వల్ల వారికి ఇది ఇష్టమైన ఆహారంగా మారుతుంది. సొరకాయను సాంబార్‌లో వేయడమే కాకుండా, ఎక్కువగా కూర వండుకుని తినడం మంచిది.. ఇలా సొరకాయను నిత్యం ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు..

# పుచ్చకాయను రాత్రి వేళ అస్సలు ముట్టుకోవద్దు..



ఎంతో మేలు చేసే ఈ పండును తినే విషయంలో కూడా కొన్ని కచ్చితమైన నియమాలు ఉన్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో పుచ్చకాయ తినడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువని ఆరోగ్య నిపుణులు ఘంటాపథంగా చెబుతున్నారు. చాలా మంది రాత్రి భోజనం తర్వాత లేదా పడుకునే ముందు చల్లగా ఉంటుందని పుచ్చకాయ ముక్కలను తింటుంటారు. కానీ ఈ అలవాటు మీ నిద్రను, జీర్ణవ్యవస్థను ఎంతలా దెబ్బతీస్తుందో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

జీర్ణక్రియపై తీవ్ర ప్రభావం

పుచ్చకాయలో దాదాపు 92 శాతం నీటితో పాటు, అధిక మొత్తంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్) ఉంటాయి. రాత్రి పూట మన శరీరంలోని మెటబాలిజం లేదా జీవక్రియ చాలా నెమ్మదిగా సాగుతుంది. ఇలాంటి సమయంలో అధిక చక్కెర కలిగిన ఆహారాన్ని తీసుకుంటే, అది జీర్ణం కావడానికి కడుపులో ఎక్కువ సమయం పడుతుంది. దీనివల్ల పొట్ట ఉబ్బరం, గ్యాస్ అజీర్ణం వంటి సమస్యలు తలెత్తుతాయి. రాత్రి వేళ జీర్ణవ్యవస్థ విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో పుచ్చకాయను అరిగించుకోవడానికి అది మరింత కష్టపడాల్సి వస్తుంది.

నిద్రా భంగం కలిగించే అధిక నీటి శాతం

పుచ్చకాయలో ఉండే అత్యధిక నీటి శాతం వల్ల ఇది 'డైయూరిటిక్' లా పనిచేస్తుంది. అంటే ఇది శరీరంలో మూత్ర విసర్జన ప్రక్రియను వేగవంతం చేస్తుంది. రాత్రి పడుకునే ముందు పుచ్చకాయ తింటే, నిద్రలో మాటిమాటికీ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి రావచ్చు. దీనివల్ల మీ గాఢ నిద్రకు ఆటంకం కలుగుతుంది. నిద్ర సరిగ్గా లేకపోవడం వల్ల మరుసటి రోజు అలసటగా, నీరసంగా అనిపిస్తుంది. సరైన నిద్ర లేకపోవడం దీర్ఘకాలంలో ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

బరువు పెరిగే అవకాశం ఉందా?

చాలా మంది పుచ్చకాయలో కేవలం నీరే ఉంటుందని భావిస్తారు, కానీ అందులో తీపి కూడా ఎక్కువే. రాత్రి పూట తిన్న తర్వాత మనం శారీరక శ్రమ చేయం కాబట్టి, ఆ చక్కెర శక్తిగా మారకుండా శరీరంలో కొవ్వుగా పేరుకుపోయే అవకాశం ఉంది. బరువు తగ్గాలనుకునే వారు రాత్రి వేళల్లో పుచ్చకాయకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారు రాత్రి సమయాల్లో దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరిగే ప్రమాదం ఉంది.

ఏ సమయంలో తినడం ఉత్తమం?

పుచ్చకాయను తీసుకోవడానికి అత్యంత అనువైన సమయం మధ్యాహ్నం. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు దీనిని తీసుకోవడం వల్ల శరీరానికి చలవ చేయడంతో పాటు పోషకాలు పూర్తి స్థాయిలో అందుతాయి. సూర్యాస్తమయం తర్వాత పండ్లను తీసుకోకపోవడమే మంచిదని ఆయుర్వేదం కూడా సూచిస్తోంది. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పుచ్చకాయను సరైన సమయంలో తిని దాని ప్రయోజనాలను పొందండి.

గమనిక: ఇది కేవలం సమాచారం మాత్రమే. సంస్థ దీనికి బాధ్యత వహించదు. ఆరోగ్యం పరమైన విషయాలను ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు తప్పనిసరిగా సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించి సలహా తీసుకోవాలి.

# ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ కీలక వ్యాఖ్యలు

స్పోర్ట్స్ డెస్క్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2008లో ప్రారంభమైన సంగతి తెలిసిందే. గత 18 ఏళ్లుగా బీసీసీఐ ఆధ్వర్యంలో ఈ లీగ్ ఎంతో విజయవంతంగా కొనసాగుతోంది. ఇటీవలే 19వ సీజన్ కూడా ప్రారంభమైన సంగతి తెలిసిందే. 2008 నుంచి 2021 వరకు ఎనిమిది జట్లతో కొనసాగింది. 2022లో లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ కొత్తగా చేరడంతో జట్ల సంఖ్య పదికి చేరింది. ఇలా అత్యంత ఆదరణ పొందిన ఐపీఎల్‌ను మరింత విస్తృతం చేయాలనే డిమాండ్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ కీలక వ్యాఖ్యలు చేశాడు.ఇప్పట్లో ఐపీఎల్ జట్లు, మ్యాచ్‌ల సంఖ్య పెంచే అవకాశం లేదని సంకేతాలు ఇచ్చాడు. 'మ్యాచ్‌ల సంఖ్యను 74 నుంచి 94కు పెంచడం కష్టం. అంతర్జాతీయ షెడ్యూల్‌తో సర్దుబాటు చేయలేకపోవడమే ప్రధాన కారణం. మార్చి నుంచి మే వరకు దీనిని పరిమిత విండోలో మాత్రమే నిర్వహించగలం. ఒకవేళ జూన్ వరకు కొనసాగిస్తే.. దక్షిణ భారతంలో చాలా ప్రాంతాల్లో వర్షాల ప్రభావం ఉంటుంది. కాబట్టి అప్పుడు మ్యాచ్‌ల నిర్వహణ కష్టం' అని అన్నాడు. 'ఒకవేళ ఒకేసారి డబుల్ హెడర్ మ్యాచ్‌లు నిర్వహించాలన్నా... ఒకేరోజు ఒకే వేదికపై రెండు మ్యాచ్‌లు నిర్వహించాలనుకున్నా బ్రాడ్‌కాస్టర్లకు ఇది అంతగా నచ్చదు. వారి పరిస్థితిని కూడా దృష్టిలో పెట్టేకునే 74 మ్యాచ్‌లకు విండోను పరిమితం చేశాము' అని అరుణ్ ధుమాల్ చెప్పుకొచ్చాడు. కాగా ఇప్పటికే టీమిండియా ఇంటర్నేషనల్ మ్యాచుల విరామం లేని బిజీ షెడ్యూల్‌తో కిక్కిరిసిపోయింది. ఇలాంటి తరుణంలో ఐపీఎల్ విస్తృతిని పెంచడం సాధ్యం కాదని అతడు పరోక్షంగా స్పష్టం చేశాడు. ఐపీఎల్ మ్యాచుల విషయానికి వస్తే.. 2023, 2024లో 74 మ్యాచ్‌లు నిర్వహించారు. 2025, 2026 సీజన్లలో 84 మ్యాచ్‌లు.. 2027 నాటికి వీటి సంఖ్య 94కు పెంచుతారనే ఊహాగానాలు వినిపించాయి. అయితే, ఇప్పటికీ అది కార్యరూపం



దాల్చలేదు. ఈ సీజన్ కూడా 74 మ్యాచ్‌లతోనే టోర్నీ కొనసాగుతోంది. తాజాగా ఐపీఎల్ ఛైర్మన్ చేసిన కామెంట్స్‌తో ఇప్పట్లో మ్యాచులు, జట్ల సంఖ్య పెరిగే అవకాశం లేదని స్పష్టమైంది.


Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No‘s: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In